ఆ అధికారులపై ఫిర్యాదు చేయండి


ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలను సన్మానిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

నర్సాపూర్ ఎంపీపీ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే సునీతారెడ్డి

నర్సాపూర్ రూరల్: ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన సమావేశానికి డుమ్మ కొట్టిన అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి ఎంపీడీఓ మధులతకు సూచించారు. సోమవారం నర్సాపూర్ ఎంపీపీ చివరి సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ జ్యోతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మండలంలోని ప్రజల సమస్యలతో పాటు ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చర్చించేందుకు ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి హాజరుకాని అధికారులకు నోటీసులు ఇచ్చి కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి చర్యలు తీసుకునేలా చూడాలన్నారు. బాధ్యతగా వ్యవరించాల్సిన అధికారులు కిందిస్థాయి సిబ్బందిని పంపించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు స్థానికంగా ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. గతంలో విద్యుత్ పరికరాలు సంగారెడ్డి నుంచి వచ్చేవని ఇటీవల సిద్దిపేటకు మార్చడంతో ఇబ్బందులు ఎదుర్కొవడంతో తిరిగి సంగారెడ్డికి మార్చాలని సమావేశంలో తీర్మానం చేశారు. ఎంపీటీసీ ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ.. సర్వేనంబర్ 79లో అక్రమ నిర్మాణాలు, అనుమతులు ఇస్తున్న మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఖాజీపేట ఎంపీటీసీ ఆంజనేయులు గౌడ్ డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు, పుస్తకాల విక్రయాలు చేస్తున్న యజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. కబ్జాకు గురవుతున్న మండల పరిషత్ స్థలానికి హద్దులు ఏర్పాటు చేయాలని, బినామీ పేర్లపై ఉన్న మండల పరిషత్ దుకాణాల సముదాయాలను అర్హులకు కేటాయించాలన్నారు. నిధులు మంజూరైన ప్రభుత్వ స్థలం లేకపోవడంతో భవనాలు నిర్మించలేకపోతున్నారని అన్నారు. రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూములను కాపాడాలన్నారు. సభ్యులు మాట్లాడుతూ.. ఎల్లాపూర్‌లో నెలకొన్న అటవీ శాఖ స్థల వివాదాన్ని పరిష్కరించాలని అన్నారు. వన మహోత్సవ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరించాలని అటవీ శాఖ అధికారులు తెలిపారు. చివరి సమావేశం కావడంతో ఎంపీపీ జ్యోతి, జెడ్పీటీసీ బాబియ్య నాయక్‌లతో పాటు ఎంపీటీసీలను ఈ సందర్భంగా శాలువాలు పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మధులత, ఎంపీపీ ఉపాధ్యక్షుడు నర్సింగరావు, పీఏసీఎస్ చైర్మన్ రాజు యాదవ్, తహసీల్దార్ కమలాద్రి, కాంగ్రెస్ నాయకులు ఆవుల రాజిరెడ్డి, సువాసిని తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

మల్లె చెరువు పరిశీలన

రామాయపేట(మెదక్): పట్టణంలోని మల్లెచెరువు నుంచి అక్రమంగా పూడిక మట్టి తరలిస్తున్నారనే ఆరోపణలు రావడంతో సోమవారం రామాయంపేట తహసీల్దార్ రజనీకుమారి, నీటిపారుదల శాఖ ఏఈ కుషాల్ చెరువును ప్రాంతాన్ని పరిశీలించారు. చెరువులోని పూడిక మట్టిని బఫర్ జోన్ పరిధిలో వేయలేని వారు పేర్కొన్నారు. ముందస్తు అనుమతి లేనిదే మట్టి తరలించొద్దని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్ఐ రాజు, సర్వేయర్ శ్రీనివాసులు, రైతులు పాల్గొన్నారు.

బోరుబావి గుంత పూడ్చివేత


సూరంపల్లిలో బోరుబావిని పూడ్చిన అధికారులు

టేక్మాల్(మెదక్): మండలంలోని సూరంపల్లి గ్రామంలో నోరుతెరిచిన బోరుబావి కథనం సోమవారం 'సాక్షి'లో ప్రచురితమైంది. దీంతో గ్రామ పంచాయతీ అధికారులు, పోలీస్‌శాఖ అధికారులు స్పందించారు. సూరంపల్లిలోని ప్రమాదకరంగా ఉన్న బోరు బావిని పూడ్చేశారు. ఏఎస్ఐ దయానంద్ తన సిబ్బందితో వెళ్లి పంచాయతీ కార్యదర్శి రవితేజ కలిసి బోరుగుంతను మట్టి, రాళ్లతో పూడ్చి దానిపై ముళ్లకంపును వేశారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన 'సాక్షి' కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

సాక్షి ఎఫెక్ట్

మురుగు నీరు తొలగింపు


రహదారిపై పారుతున్న మురుగు తొలగిస్తున్న సిబ్బంది

నర్సాపూర్ రూరల్: మండలంలోని లింగాపూర్ ప్రధాన రహదారిపై పారుతున్న మురుగునీటి కథనం సోమవారం 'సాక్షి'లో ప్రచురితమైంది. దీంతో అధికారులు స్పందించి మురుగు నీరు తొలగించారు.

రిజిస్ట్రేషన్‌లు నిలిపివేయాలి

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కొండాపూర్ గ్రామంలోని సర్వేనంబర్ 144లోని భూమి ఖారీజ్ ఖాతాగా ఉన్నదని ఇందులో రిజిస్ట్రేషన్‌లు చేస్తున్నారని, వాటిని నిలిపివేయాలని గ్రామస్తులు తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. సోమవారం అనంతరం తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తరతరలుగా ఈ భూమిలో ఉంటున్న తమకు అన్యాయం చేస్తున్నారని, తమకు న్యాయం జరిగే వరకు నిరసనలు కొనసాగిస్తామన్నారు.

లారీ అసోసియేషన్ ఏర్పాటు

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని లారీ ఓనర్స్ ఆధ్వర్యంలో సోమవారం నూతనంగా మండల లారీ అసోసియేషన్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా కార్యాలయాన్ని మండల గౌడ సంఘం అధ్యక్షుడు వెంకట్ గౌడ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మల్లేశం గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు మల్లేశం, శ్రీనివాస్ గుప్తా, శ్రీహరి, ధన్‌రాజ్, గోపాల్ పాల్గొన్నారు.

షాపింగ్ కాంప్లెక్స్ పనులకు శంకుస్థాపన


పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ జ్యోతి

నర్సాపూర్ రూరల్: నర్సాపూర్ ఎంపీపీ కార్యాలయ ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం ఎంపీపీ జ్యోతి, ఎంపీటీసీ సభ్యులతో కలిసి పనులకు శంకుస్థాపన చేశారు. ఎంపీపీ, ఎస్ఎఫ్‌సీ నిధులు రూ 8. 28 లక్షలతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మధులత, ఎంపీటీసీలు ఆంజనేయులు గౌడ్, శ్రీనివాస్ గుప్తా, లక్ష్మి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు శివ్వంపేటలో మూడోసారి తైబజార్ వేలంపాట

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలో తైబజార్ నిర్వహణ కోసం మంగళవారం మూడోసారి తైబజార్ వేలం పాట నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి రమాదేవి తెలిపారు. మంగళవారం ఉదయం 11:30 పంచాయతీ కార్యాలయంలో వేలం పాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఎంపీటీసీల సేవలు మరువలేనివి


చిలప్‌చెడ్‌లో ఎంపీపీ, ఎంపీటీసీలను సన్మానిస్తున్న అధికారులు


చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగిలో ఎంపీటీసీలను సన్మానిస్తున్న అధికారులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల ఎంపీటీసీల సేవలు మరువలేనివని, వారి కృషితో గ్రామాలు అభివృద్ధి చెందాయని అధికారులు అన్నారు. మరో రెండు రోజుల్లో ఎంపీటీసీల పదవీకాలం ముగియనుండడంతో సోమవారం అధికారులు, ఎంపీటీసీలను సన్మానించారు. అనంతరం ఎంపీటీసీలు వారిని సన్మానించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ప్రతీ అభివృద్ధి పనిలో ఎంపీటీసీలు తమవంతు సహకారం అందించారన్నారు. మండలంలో ప్రభుత్వ కార్యాలయ శాశ్వత భవనాల లోటు మాత్రం మిగిలే ఉందన్నారు. అనంతరం ఎంపీటీసీలు మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పాటైన చిలప్‌చెడ్ మండల అభివృద్ధికి తమవంతు కృషి చేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వినోదరెడ్డి, వైస్ ఎంపీపీ విశ్వంభర, ఎంపీటీసీలు సుభాష్‌రెడ్డి, మల్లయ్య, మల్లమ్మ, మండల కోఆప్షన్ మెంబర్ షఫీ, ఎంపీడీఓ ఆనంద్, తహసీల్దార్ ముసాద్దిక్, డిప్యూటీ తహసీల్దార్ సింధూజ, ఏంపీఓ శరత్‌కుమార్, ఏపీఓ శ్యాంకుమార్, ఏఎస్ఐ మిస్బావుద్దీన్, ఆర్ఐ వెంకటేశ్వర్, ఏపీఎం ప్రేమలత, ఆయా గ్రామాల కార్యదర్శులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రం నార్సింగి ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీటీసీలను సన్మానించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ఎంపీడీఓ చిన్నారెడ్డి మాట్లాడారు. నార్సింగి నుంచి పుల్కల్‌కు బదిలీపై వెళ్లిన ఎంపీడీఓ ఆనందమేరిని పలువురు ప్రజాప్రతినిధులు, సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ సబిత, వైస్‌ఎంపీపీ సుజాత, ఎంపీటీసీలు సుజాత, సత్యనారాయణ, సంతోష్‌గౌండ స్వామి, కోఆప్షన్ ఇలియాస్, అధికారులు, మాజీ సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

వన మహోత్సవానికి ఏర్పాట్లు చేయండి

చిలప్‌చెడ్(నర్సాపూర్): మొక్కలు నాటేందుకు మండలంలో వన మహోత్సవానికి తగిన ఏర్పాట్లు చేయాలని ఎంపీడీఓ ఆనంద్, ఏపీఓ శ్యాం అన్నారు. సోమవారం వారు మండల కేంద్రం చిలప్‌చెడ్ ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు రాకుండా ముఖ్యంగా దోమల నివారణకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. ప్రతీ ఫ్రైడే రోజు, డ్రైడే కార్యక్రమం నిర్వహించాలన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల లోటు రాకుండా చూసుకోవాలన్నారు. వన మహోత్సవాన్ని వందశాతం విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఈసీ భగవాన్‌రెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీడీఓ ఆనంద్

వేతనాల కోసం కార్మికుల ధర్నా


గోల్ఫ్ కోర్టు ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

వెల్దుర్తి(తూప్రాన్): మాసాయిపేట మండలంలోని బొమ్మారం గ్రామ శివారులోని గోల్ఫ్ కోర్టు ప్రధాన గేటు వద్ద కార్మికులు ధర్నా చేశారు. విధులను బహిష్కరించి యజమానులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మూడు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కార్మికులు వాపోయారు. అరకొర వేతనాలతో కాలం వెల్లదీస్తున్న తమకు మూడు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో పిల్లల చదువులకు ఫీజులు చెల్లించలేకపోతున్నామని, అద్దెలు చెల్లించలేక సతమతం అవుతున్నామన్నారు. వేతనాల కోసం యాజమాన్యాన్ని ప్రశ్నిస్తే డైరెక్టర్‌ల మధ్య గొడవల కారణంగా వేతనాలు చెల్లించలేక పోతున్నామని సమాధానం చెబుతున్నారని ఆరోపించారు. ఏదేమైనా వేతనంపైనే ఆధారపడి జీవిస్తున్న తమకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **ఆర్థిక సాయం**

కొడిపల్లి(నర్సాపూర్): అనారోగ్యంతో బాధపడుతున్న స్నేహితుడికి పదో తరగతి క్లాస్‌మెట్స్ ఆర్థిక సాయం చేశారు. మండల కేంద్రం కొడిపల్లికి చెందిన పద్మశంకర్ కాలేయ వ్యాధితో బాధపడుతున్నాడు. అతని పరిస్థితిని తెలుసుకున్న క్లాస్‌మెట్స్ సోమవారం రూ. 30వేలు ఆర్థిక సాయం అందచేశారు. ఆరునెలల క్రితం రూ. 76వేలు సాయం చేయగా, మరోసారి అండగా నిలిచారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌గుప్తా, మహేందర్‌గుప్తా, రాయగిరి, రవిగౌడ్, ఆంజనేయులు, ప్రమేష్, యాదుల్, సుధాకర్, మనోహర్‌గౌడ్, ఏక్‌బాల్ పాల్గొన్నారు.

◆ **సైబర్ నేరాలపై అవగాహన**

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రం చిన్నశంకరంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలపై పోలీసులు అవగాహన కల్పించారు. విద్యార్థులు సైబర్ నేరాలతో మోసాలకు గురికావొద్దని ఏఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు. డ్రైవింగ్ నిబంధనలు, పోక్సో చట్టం, బాల్య వివాహాలు తదితర అంశాలను వివరించారు. కార్యక్రమలో ప్రిన్సిపాల్ నాగేందర్, పోలీస్ సిబ్బంది, లెక్చరర్‌లు విద్యార్థులు పాల్గొన్నారు.

◆ **మనోహరాబాద్ ఎస్ఐగా సుభాష్‌గౌడ్**

మనోహరాబాద్(తూప్రాన్): మనోహరాబాద్ మండల నూతన ఎస్ఐగా సుభాష్‌గౌడ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మనోహరాబాద్‌లో పని చేస్తున్న కరుణాకర్‌రెడ్డి మెదక్ ఎస్పీ కార్యాలయానికి వీఆర్‌గా బదిలీ అయ్యారు.

◆ **అతిథి ఉపాధ్యాయులు కావాలి**

తూప్రాన్: పట్టణ సమీపంలోని టోల్‌ప్లాజా సమీపంలోని గురుకుల కళాశాలలో అతిథి ఉపాధ్యాయుల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నాట్లు కళాశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కళాశాలలో జేల్ జ్యుయాలజీ, కెమిస్ట్రీ, పీజీటీ మ్యాథ్స్, హిందీ, పీఈటీ గా పని చేసేందుకు అర్హులైనవారు గురుకులంలో సంప్రదించాలని కోరారు.

◆ **'మట్టి తరలింపులో ఎమ్మెల్యేకి ప్రమేయం లేదు'**

రామాయంపేట(మెదక్): రామయంపేటలోని మల్లె చెరువు నుంచి ఎమ్మెల్యే పేరు చెప్పుకొని కొంతమంది అక్రమంగా మట్టి తరలిస్తున్నారని కొందరు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రామచంద్రగౌడ్, నాయకులు శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రకాష్ సోమవారం మాట్లాడుతూ... నిబంధన మేరకు రైతులు చెరువు నుంచి మట్టిని తరలిస్తుండగా కొందరు డబ్బులు డిమాండ్ చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు.

◆ **సూక్ష్మ పోషకాల కిట్లు అందజేత**

చేగుంట(తూప్రాన్): మండలంలోని రాంపూర్ కసాన్‌పల్లి గ్రామాల్లో సోమవారం సెహగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా రైతులకు సూక్ష్మ పోషకాలను అందించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం లీడ్ వాణి మాట్లాడుతూ సకాలంలో వరినాట్లు వేసుకోవాలని, అన్నారు. సూక్ష్మపోషకాల వాడకాన్ని తెలియజేశారు. కార్యక్రమాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు విజయ్, శ్రవణ్, ఆయా గ్రామాల మహిళలు పాల్గొన్నారు.

◆ **తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలి**

రామాయంపేట(మెదక్): విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని రామయంపేట సీఐ వెంకట్ రాజాగౌడ్ సూచించారు. సోమవారం బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వివేకానంద యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్, సభ్యులు కిరణ్, గణేశ్, నాగార్జున, ఉమా మహేశ్ పాల్గొన్నారు.

బీజేవైఎం అభివృద్ధికి కృషి

నర్సాపూర్: జిల్లాలో బీజేవైఎం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శిగా నియమితులైన భరత్‌రాం తెలిపారు. సోమవారం మెదక్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో తనను బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, జిల్లా పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు సతీష్ తదితరులు తనకు ఉత్తర్వులు అందజేశారని ఆయన చెప్పారు.

'పాస్‌బుక్‌లు ఉన్న వారికి ఇవ్వండి'


మాట్లాడుతున్న రైతు సేవా సహకార సంఘం చైర్మన్ రమేశ్

పాపన్నపేట(మెదక్): పట్టాదార్ పాస్‌బుక్‌లు ఉన్న వారందరికీ రైతు భరోసా ఇవ్వాలని రైతులు తీర్మానం చేశారు. సోమవారం కొత్తపల్లి రైతు సేవా సహకార సంఘం, పాపన్నపేట పీఏసీఎస్ ఆధ్వర్యంలో రైతుల అభిప్రాయలు సేకరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, వ్యవసాయ అధికారి కృష్ణ, సొసైటీ చైర్మన్లు రమేశ్, మల్లేశం, కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డితో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

అల్లాదుర్గం(మెదక్): గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సోమవారం సీఐటీయూ జిల్లా కార్యదర్శి నర్సమ్మ ఎంపీడీఓ శంకర్ యాదవ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కార్మికులకు పెండింగ్‌లో ఉన్న 8 నెలల వేతనాలను విడుదల చేయాలన్నారు. అధికారులు, ప్రభుత్వం స్పందించి కార్మికులకు వేతనాలు విడుదల చేయాలని కోరారు.


రామాయంపేటలో డాక్టర్లను సన్మానించిన లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

వైద్యులకు సన్మానం

నర్సాపూర్: డాక్టర్స్ డేను పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలోని వైద్యులను గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. డాక్టర్ వీణకుమారి, మీర్జానజీంబేగ్, వంశీకృష్ణ, రాజేష్‌కుమార్, వీరజాదవ్, శ్రీలేఖ, రాం, అమరేందర్, మాధవి తదితరులను సన్మానించారు. కార్యక్రమంలో గ్రేస్ ఫౌండేషన్ సంస్థ ప్రతినిధులు లక్ష్మణ్‌పాల్, ప్రేంకుమార్, సాగర్, కిరణ్ పాల్గొన్నారు.


నర్సాపూర్ ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులను సన్మానిస్తున్న గ్రేస్ సంస్థ ప్రతినిధులు

రామాయంపేటలో..

రామాయంపేట(మెదక్): పట్టణంలో లయన్స్‌క్లబ్ సభ్యులు ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లింబాద్రి, డాక్టర్ సుకేషిని సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు శ్రీనివాసరావు, సాగర్, దామోదర్ రావు పాల్గొన్నారు.

చేగుంటలో..

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్స్‌డే సందర్భంగా డాక్టర్లను సన్మానించారు. చేగంట ప్రభుత్వ ఆస్పత్రిలో మెడికల్ ఆఫీసర్ అనీల్‌కుమార్, హోమియో డాక్టర్ మృదుల, ప్రైవేట్ డాక్టర్లు సూర్యప్రకాశ్, ఉదయ్‌భాస్కర్, జ్ఞానేశ్వర్, మౌనికలను సన్మానించారు. లయన్స్ అధ్యక్షులు నాగరాజు, రాంచంద్రం, సతీష్, నర్సింలు, దుర్గం అనీల్, సూర్యప్రకాశ్, నాగరాజు, సత్యనారాయణ, లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.


చేగుంట(తూప్రాన్): డాక్టర్లను సన్మానిస్తున్న లయన్స్ ప్రతినిధులు

నూతన చట్టాలపై విద్యార్థులకు అవగాహన


మాట్లాడుతున్న ఎస్ఐ బాలరాజు

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం పోలీసు శాఖ మాతాశిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ బాలరాజు మాట్లాడుతూ.. భారతీయ న్యాయ సంహిత చట్టం ఇండియన్ పీనల్‌కోడ్ స్థానంలో ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా తయారు చేసిన విధానం వివరించారు. కొత్త న్యాయ చట్టాలపై వంద రోజుల పాటు ప్రజలకు విద్యార్థులకు, ఇతర వర్గాల వారికి అవగాహన పెంపొందిస్తామని తెలిపారు. మిషన్ శక్తి కోఆర్డినేటర్ సంతోషి మాట్లాడుతూ.. భ్రూణహత్యలను ఆపేందుకు ఏర్పాటు చేసిన పీసీపీఎన్‌డీటీ చట్టం గురించి వివరించారు. ఈ చట్టంతో బాల్య వివాహ నిర్మూలన, లింగనిష్పత్తి అరికట్టేందుకు ఉపయోగం ఉంటుందన్నారు. మిషన్ శక్తి జెండర్ స్పెషలిస్ట్ కవిత, నాగమణిలు సైబర్ క్రైం, సఖీ సర్వీస్, చైల్డ్‌లైన్ సర్వీస్, పోక్సో చట్టాలను వివరించారు. కార్యక్రమంలో నిజాంపేట ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ హరిప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ప్రమోద్‌కుమార్, లెక్చరర్‌లు పాల్గొన్నారు.

గీతా స్కూల్‌లో
ఉత్తమ బోధన

- ఈ విద్యా సంవత్సరం 27 మంది విద్యార్థులు పదిలో 10/10 జీపీఏ
- ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ మాధవి రామాంజనేయులు



మెదక్‌జోన్: తమ పాఠశాలలో ఉత్తమబోధన ఉంటుందని మెదక్, మంబోజిపల్లి గీతా ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ మాధవి రామాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 30 ఏళ్లుగా ర్యాంకుల్లో మొదటిస్థానంలో నిలిచిందని అన్నారు. మంబోజిపల్లి, మెదక్ పట్టణంలోని గీతా ఉన్నత పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ, ప్రైమరీ, హైస్కూల్‌తో పాటు హాస్టల్ వసతి కలదన్నారు. 6వ, తరగతి నుంచి సీబీఎస్ఈ, ఇంటిగ్రేటెడ్ సిలబస్, ఐఐటీ, ఇంటర్ నేషనల్ లీడ్ బోధన విధానంలో కోచింగ్‌లు ఇస్తామన్నారు. డిజిటల్ తరగతులు, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ క్లాసెస్, ప్రత్యేక ల్యాబ్‌లు, విశాలమైనా క్రీడా మైదానం, రవాణా సదుపాయం కలదని వివరించారు. 2024- 25 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు కొనసాగుతున్నాయని, మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్లను 85002 26363, 85002 26565, 85001 16060 సంప్రదించగలరు.

గీతా పాఠశాల భవనం


అర్హులకు రైతు భరోసా కల్పించండి

శివ్వంపేట(నర్సాపూర్): అర్హులైన రైతులందరికీ రైతు భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రామిరెడ్డి, ఎంపీపీ హరికృష్ణ అన్నారు. రైతు భరోసా పథకాన్ని అమలు చేసే విషయంలో రైతుల అభిప్రాయాలు సేకరించేందుకు సోమవారం శివ్వంపేట పీఏసీఎస్ సర్వసభ్య ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇవ్వనున్న రైతు భరోసా 10 ఎకరాలలోపు రైతులకు వర్తింపజేయాలని, బడా భూస్వాములకు ఇవ్వొద్దన్నారు. ప్రభుత్వం ఇచ్చే బోనస్ రూ.500 అన్నిరకం వడ్లకు ఇవ్వాలని, విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీపీ, చైర్మన్ మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఇబ్బందులకు రాకుండా ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, పీల్డ్ అధికారి కృష్ణాకర్, ఏఓ లావణ్య, సీఈఓ మధు, డైరెక్టర్లు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సుదర్శన్, జిల్లా రైతు రక్షణ సమితి గౌరవాధ్యక్షుడు మైసయ్యయాదవ్, నాయకులు మాధవరెడ్డి, యాదగౌడ్, భిక్షపతిరెడ్డి, భిక్షపతిరావు, నారాయణరావు, వీరస్వామి, రవి నాయక్, పాపయ్యచారి,శ్రీనివాస్ పాల్గొన్నారు.


శివ్వంపేట(నర్సాపూర్): ప్రత్యేక సమావేశంలో వివరాలు సేకరిస్తున్న అధికారులు

మదూర్‌లో ..

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని మదూర్ రైతు వేదికలో రైతు భరోసా ప్రజాభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా డీసీఓ కరుణ మాట్లాడారు. రైతులకు రైతు భరోసా అందించాలని కోరారు. కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు లక్ష్మీప్రసన్న, శ్రీనివాస్, వైస్‌చైర్మన్ యాదగిరి, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

నిజాంపేటలో..

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం రైతు భరోసాపై అత్యవసర సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీసీఓ కరుణ, మండల ఇన్‌చార్జి వ్యవసాయ అధికారిరాజ్ నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇన్‌కమ్ టాక్స్ సంబంధం లేకుండా చిన్న సన్నకారి రైతులకు కూడా సకాలంలో రైతు భరోసా అందించాలని తీర్మానం చేశారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్లు బాపురెడ్డి, సీఈవోలు శోభారాణి, వ్యవసాయ విస్తీర్ణాధికారి కావేరి, సొసైటీ డైరెక్టర్లు సుధాకర్‌రెడ్డి, అబ్దుల్ అజీజ్, శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రాజ్యం, మాజీ సర్పంచ్ సత్యనారాయణ , మావురం రాజు, వై వెంకటేశం, చిన్న అంజిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


నిజాంపేటలో రైతు భరోసాపై వివరాలు సేకరిస్తున్న అధికారులు